క్లుప్తంగా

కాశీవిశ్వనాథస్వామి కల్యాణోత్సవానికి రూ.లక్ష విరాళం


నగదు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని అతిపురాతన ఆలయం శివానగర్ బచ్చునాగంపల్లి కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో ఈనెల 8నజరిగే కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి సుప్రియ శుక్రవారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యుడు ఉక్కిశిల గోవిందుకు నగదును అందించారు.

ఇళ్ల స్థలాల పరిశీలన


విచారణ చేస్తున్న ఆర్డీఓ వెంకటశివరాంరెడ్డి

ముదిగుబ్బ: మండల కేంద్రంలో వివాదాస్పద ఇళ్ల స్థలాలను శుక్రవారం ఆర్డీఓ వెంకటశివరాంరెడ్డి పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన దంపెట్ల నారాయణ ఇటీవల మృతి చెందాడు. అప్పట్లో మృతదేహానికి నివాళులర్పించడానికి మృతుడి స్వగ్రామానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చారు. ఆ సమయంలో అక్కడే ఉన్న అప్పటి కలెక్టర్‌కు మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని సీఎం సూచించారు. కొద్ది రోజుల అనంతరం మృతుడి కుటుంబ సభ్యులు కలెక్టర్‌ను కలిశారు. తమకు ముదిగుబ్బలో ఇంటి స్థలం ఇవ్వాలని కోరాగా కలెక్టర్ ఇంటి పట్టాలను వారికి ఇవ్వాలంటూ ఆర్డీఓకు సూచించారు. వారి ఆదేశాల మేరకు తహసీల్దార్ ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కాగా తహసీల్దార్ ఇచ్చిన ఇళ్ల పట్టాల్లో తమకు పట్టాలు ఇచ్చారంటు కొంత మంది కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ సూచనల మేరకు శుక్రవారం ఆర్డీఓ విచారణ చేపట్టారు. నివేదికలను కలెక్టర్‌కు పంపుతామని ఆర్డీఓ తెలిపారు. డిప్యూటి తహసీల్దార్ ప్రసన్నకుమార్, వీఆర్‌ఓ నవీన్‌లు పాల్గొన్నారు. కాగా అధికారులు అక్కడి నుంచి వెళ్లగానే నారాయణ సోదరుడు పుల్లయ్యను కొంతమంది దాడి చేసి కొట్టారు.

వైద్యం కోసం ఆర్థికసాయం


బాధితుడికి నగదు అందిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

తాడిమర్రి: ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన వీరపు మునిగోపాల్ వైద్యం కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడు, యువనేత కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఎస్సీ కాలనీకి చెందిన ముని గోపాల్ ఇటీవల ద్విచక్ర వాహనంపై నుంచి పడి కాలు విరిగింది. వైఎస్సార్ సీపీ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బాధితుడికి ఆర్థిక సాయం చేశారు. నాయకులు రాజేంద్ర, సన్నప్పయ్య, హరి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన


సభ ఏర్పాట్లపై సూచనలిస్తున్న దృశ్యం

తలుపుల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బహిరంగ సభకు హాజరవుతారని పూల శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు ఇబ్బంది పడకుండా తాగునీరు, భోజన సదుపాయాలు కల్పించాలని నాయకులకు సూచించారు. జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, నాయకులు వివేకానందరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

తనకల్లు: ఈతోడు అంబేడ్కర్ నగర్‌కు చెందిన సప్పిడి నరసింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కదిరి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ రూ. 10 వేలు ఆర్థికసాయం చేశారు. ఆ మొత్తాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేయించారు. నాయకులు సానే జనార్దన్‌రెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా పింఛన్ల జాతర



ఈ ఫొటోలో కన్పిస్తున్న మహిళ పేరు లక్ష్మీదేవి. ఈమెది గాండ్లపెంట మండలం వేపరాల. ఈమె భర్త ఏడేళ్ల క్రితం మరణించాడు. ఉన్న ఇద్దరి కూతుళ్లకు పెళ్లి చేసింది. గత ప్రభుత్వాలు ఇచ్చే అరకొర పింఛన్‌తో ఇబ్బందులు పడేది. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక ఠంచన్‌గా పింఛన్ మొత్తం అందుతోంది. వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల కింద కూడా లబ్ధి పొందింది. ప్రస్తుతం ప్రతి నెలా రూ.3 వేలు పింఛన్‌తోపాటు వివిధ పథకాల కింద వచ్చే సొమ్ముతో ఆత్మగౌరవంతో బతుకుతోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేలును జీవితంలో మరువలేనిని చెబుతోంది.

- పుట్టపర్తి నియోజకవర్గంలో 43,104 మందికి వైఎస్సార్ పింఛన్ కానుక
- కదిరిలో 44,524 మందికి..
- ధర్మవరంలో 48,485 పింఛన్లు


పుట్టపర్తి మండలం బొంతలపల్లిలో పింఛన్ మొత్తం అందిస్తున్న వలంటీర్ శివానంద



ఈ చిత్రంలో పింఛన్ అందుకుంటున్న మహిళ పేరు మలిశెట్టి లక్ష్మీదేవమ్మ. ఈమె ధర్మవరంలోని కొత్తపేటలో నివసిస్తోంది. నడవలేని స్థితిలో ఉంది. ఈమెకు ఉన్న ఒక్క కుమారుడు కిరాణాషాపులో ఉంటాడు. గతంలో పింఛన్ తీసుకునేందుకు నానాఅవస్థలు పడేది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ సొమ్ము అందిస్తుండటంతో సంతోషం వ్యక్తం చేస్తోంది. జగన్ దేవుడులా వచ్చి పింఛన్ మొత్తాన్ని ఇంటి వద్దే అందేలా చేస్తున్నాడని ఆమె చెబుతోంది.

పుట్టపర్తి అర్బన్: వైఎస్ జగన్ సర్కార్ పింఛన్ల పంపిణీని జాతరలా నిర్వహిస్తోంది. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతున్నాయి. సచివాలయంలో దరఖాస్తు చేయడమే అలస్యం పింఛన్లు మంజూరు చేస్తున్నారు. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందజేస్తుండడంతో అవ్వాతాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 28 వేల మందికి కూడా ఇచ్చే వారు కాదు. ప్రస్తుతం జగన్ ప్రభుత్వం ఏకంగా 43 వేలకు మందికి పైగా పింఛన్లు అందిస్తోంది. ఇక పింఛన్ మొత్తం ఏకంగా రూ.12,80,98,500 అందిస్తున్నారు. శుక్రవారం మొదటి రోజే పుట్టపర్తిలో 72 శాతం పంపిణీ పూర్తి చేశారు. ఇక కదిరి నియోజక వర్గంలో 44,524 మందికి గాను రూ.13.57 కోట్లు పంపిణీ చేస్తుండగా తొలిరోజు 70 శాతం పంపిణీ చేశారు. ఇక ధర్మవరం నియోజక వర్గంలో 48,485 మందికి గాను రూ.14.51 కోట్లు అందిస్తుండగా ఇందులో 73 శాతం పంపిణీ పూర్తయింది.

వైఎస్సార్ పింఛన్ కానుక వివరాలు..

నియోజక వర్గం	లబ్ధిదారులు	మొదటి రోజు పింఛన్ పొందిన లబ్ధిదారులు	మొదటి రోజు పంపిణీ చేసింది(రూ.కోట్లలో)	పంపిణీ మొత్తం (రూ.కోట్లలో)
పుట్టపర్తి	43,104	29,982	12.80	8.80
కదిరి	44,524	29,201	13.57	9.81
ధర్మవరం	48,485	35,450	14.51	10.62

వయసు పైబడి అవస్థలు పడేవాడిని



వయసు పైబడి పింఛను కోసం వెళ్లాలంటే అవస్థలు పడేవాడిని. కాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చి ఇంటికే వాలంటీర్ ద్వారా పింఛను అందిస్తున్నాడు. వృద్ధాప్యంలో వృద్ధుల కష్టాలను తెలుసుకుని ఒకటో తేదిన తెల్లవారుజామున మేము ఇంకా ముఖం కూడా కడగకనే వలంటీర్లు పింఛను ఇస్తున్నారు. ఇలాంటి జగన్‌ను మరోసారి గెలిపించాల్సిన బాధ్యత పింఛనుదారులపై ఉంది.

– ఆలకుంట వెంకటరాముడు, పింఛనుదారుడు, కొత్తపేట

పింఛన్ సొమ్మే ఆధారం



గత ప్రభుత్వ హయాంలో పింఛన్ సొమ్ము ఎప్పుడిస్తారా అని ఎదురుచూడాల్సి వచ్చేది. పంపిణీ రోజు రచ్చకట్ట వద్ద ఎండలో గంటల తరబడి వేచి ఉండే వాళ్లు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి నెలా 1వ తేదీ తెల్లవారుజామునే వలంటీర్ ఇంటి కొచ్చి పింఛన్ సొమ్ము అందిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతోషంగా జీవిస్తున్నాం. మాలాంటి ముసలోళ్లకు పింఛను సొమ్మే ఆధారం.

–వెంకటరాముడు, దివ్యాంగుడు, అప్పరాచెరువు, బత్తలపల్లి మండలం

'ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం'


వృద్ధురాలితో మాట్లాడుతున్న మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటా పర్యటించారు. కౌన్సిలర్ రేష్మా నాసీర్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు మక్బూల్ అహ్మద్‌ను పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన స్థానికులను అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇంటికే వలంటీర్ల ద్వారా అందిస్తున్నాన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి కరోనా సమయంలో కూడా పథకాలను అన్నింటినీ అమలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌ఎండీ ఇస్మాయిల్, పరికి సాధిక్ బాషా, సాదత్ అలీఖాన్, వేముల ఫయాజ్, కౌన్సిలర్లు ఇస్మాయిల్, ఖాశీం, షబ్బీర్, ఆలయ చైర్మన్ గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కదిరి అర్బన్: పట్టణంలోని 9వ వార్డులో శుక్రవారం విద్యార్థి విభాగం నేత రాఘవేంద్రతో కలిసి . వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాఘవేంద్ర మాట్లాడుతూ కృష్ణా జిల్లా పామర్రులో విద్యాదీవెన లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమచేశారన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తనకల్లు: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను కదిరి డీఎస్పీ శ్రీలత శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ధరణిబాబు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అర్హులందరికీ లబ్ధి



కృష్ణాపురంలో ఆర్బీకే కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, శాంతమ్మ తదితరులు , పార్టీలోకి చేరినవారితో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, బోయ శాంతమ్మ

- ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ

పుట్టపర్తి: జగనన్న పాలనలో అర్హులందరికీ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ కోరారు. శుక్రవారం బుక్కపట్నం మండలం కృష్ణాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి గడచిన 57 నెలల్లో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నేరవేర్చామని, అందుకే తమ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా రెండు పెద్ద జాతీయ రహదారులు ఏర్పాటు చేశామన్నారు. ముదిగుబ్బ–బుక్కపట్నం–పుట్టపర్తి మీదుగా కోడూరు తోపు వరకు రూ.1,750 కోట్లతో 80 కిలో మీటర్ల మేర 342 జాతీయ రహదారి పనులు 70 శాతం పనులు పూర్తీ కాగా గ్రీన్ ఫీల్డు ఎక్స్‌ప్రెస్ హైవే నియోజకవర్గంలో అత్యధిక కిలోమీటర్లు వెళుతోందన్నారు. ఇందు కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయన్నారు.

బోయ శాంతమ్మను కలిసిన వాల్మీకులు

హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మను వాల్మీకులు వైఎస్సార్‌సీపీ నేతలు బిట్రగుంటపల్లి కిష్ట తదితరులు కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ హుస్సేన్, సీనియర్ నాయకులు రిటైర్డు టీచర్ భాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి, జిల్లా అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, గ్రామ సచివాయాల మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడి, ఎంపీటీసీ కేశవనాయుడు, గోపాలపురం గోవిందు, రఘు, చిన్న గోవిందు, ఓబిలేసు, శీన, షబ్బీర్, గొల్ల కిష్ట, సాకే రమేష్, నాగేంద్ర, కుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు కదీర్, మండల పరిశీలకులు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన సేవలందించాలని గ్రామ సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్ భవనాలు నిర్మిస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ అన్నారు. వారు శుక్రవారం జిల్లా అగ్రీ అడ్వైజరీబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి తదితరులతో కలిసి కృష్ణాపురంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలకు సొంతూరులోనే సేవలందేలా గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. వీటి ద్వారా 500 పైగా సేవలందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ హుస్సేన్, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, ఏఓ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

అమడగూరులో టీడీపీకి షాక్

అమడగూరు: మండలంలోని బాలప్పగారిపల్లి, సానేవారిపల్లి, గువ్వలపల్లి, చెందిన సుమారు 100 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మ శుక్రవారం ఆయా గ్రామాల్లో వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగభూషణం, రామిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, రామచంద్ర, అనిల్, వెంకటేష్, సోమశేఖర్, బయారెడ్డి, రామచంద్రారెడ్డి, రామకృష్ణ, ఆదినారాయణ, నారాయణమ్మ, అంజినమ్మ, శారద, మౌనిక, కళావతి, రామాంజినమ్మతో పాటుగా 100 కుటుంబాలు పార్టీలోకి చేరాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీ లక్ష్యంగా పని చేయండి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బూత్‌స్థాయి కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల సభ్యులతో ఎమ్మెల్యే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఇంట్లో మంచి జరిగిందా? లేదా అని అడిగి తెలుసుకుని వారితో ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా వారిని ఒప్పించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా నెరవేర్చారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు వెళ్లుతోందన్నారు.

రూ.5,677 కోట్లతో అభివృద్ధి పనులు

ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ 5,677 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో 1,04,305 కుటుంబాలుంటే వాటిలో 97,244 కుటుంబాలకు అంటే 93 శాతం ఇళ్లకు రూ.3,024 కోట్లను సంక్షేమ పథకాల ద్వారా అందించామన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే ఈ సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి వారి కుటుంబాలను మరింత ఆదుకొని వారి జీవన ప్రమాణాలను పెంపొందిస్తాన్నారు.

జనం మెచ్చిన నాయకుడు జగనన్న


మక్బూల్ అహ్మద్, కడపల మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు


టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మక్బూల్ అహ్మద్, జ్యోతక్క

తనకల్లు: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని, జనం మెచ్చిన నాయకుడు జగనన్న అని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి అన్నారు. ఈతోడులో టీడీపీకి చెందిన 20 కుటుంబాల వారు మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి సీఎం జగనన్న అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల అండతో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగనన్న సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు టీడీపీ కార్యకర్తలు రమణారెడ్డి, రమేష్, మహేష్, సోమశేఖర్, శంకరప్ప, ఉత్తప్ప, జయరాం, మారప్ప, నరసింహులు, అంజినప్ప, చిన్న బావన్న, గణేష్, నరసింహులు, నగేష్ తదితరులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, సునీల్, అశోక్‌రెడ్డి, నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, శివారెడ్డి, షామీర్, దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం

కదిరిటౌన్: కదిరి నియోజక వర్గంలో వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు (అరుణ)జ్యోతక్క అన్నారు. ఆమె కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను శుక్రవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా కదిరి మున్సిపాలిటీ పరిధిలోని కస్తూరి బాయి వీధికి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి బీఎస్ మక్బూల్ అహమ్మద్, జ్యోతక్క కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షిప్త సమాచారం

పోలీస్ ఉద్యోగులకు వీడ్కోలు

పుట్టపర్తి టౌన్: జిల్లాలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. హిందూపురం టూటౌన్ ఎస్ఐ భాస్కర్ ప్రసాద్‌రాజు, కనగానపల్లి పీఎస్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి పదవీ విరమణ పొందారు. శుక్రవారం వారిని తన చాంబర్‌లో ఎస్పీ మాధవరెడ్డి, అడిషనల్ ఎస్పీ విష్ణుతో కలిసి పూలమాల, శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఏఓ సుజాత, ఆర్ఐ రవికుమార్, సూపరింటెండెంట్ సర్వస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నం

నల్లచెరువు: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద సర్వే నంబర్–183లోని ప్రభుత్వ స్థలంలో ఓ వ్యక్తి పునాదులు తవ్వేందుకు యత్నించాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ పంచరత్నమ్మ, పంచాయితీ కార్యదర్శి వసుంధర అధికారులతో కలిసి అక్కడకు చేరుకొని పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ స్థలంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మించనున్నట్లు వారు తెలిపారు.

జూదరుల అరెస్ట్

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని బోయరామన్నగారిపల్లి సమీపంలో పేకాట ఆడుతున్న 10 మందిని పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.40,250 నగదు, 6 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ పుల్లయ్య తెలిపారు.

రోగులకు భోజన ప్యాకెట్ల పంపిణీ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు రోగులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రోగులు, వారి సహాయకులు 360 మందికి భోజన ప్యాకెట్లు అందించడంతోపాటు గర్భిణులకు స్వీట్లు అందించారు.

పరీక్ష సామగ్రి వితరణ

కదిరి అర్బన్: పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం హార్ట్ టు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాత బ్రహ్మ పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. హార్ట్ టు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మూడే రవినాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ నాయక్ పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో నాణ్యమైన వైద్యం

తాడిమర్రి: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు వైద్యాధికారి గోవర్ధన్ నాయుడు పేర్కొన్నారు. కునుకుంట్ల గ్రామంలో శుక్రవారం ఆయన బత్తలపల్లి ఆర్డీటీ వైద్యులు జనరల్ ఫిజీషియన్ నవీన్‌కుమార్, గైనకాలజిస్టు కిశోరిరెడ్డితో కలసి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 328 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆఫ్తాలమిక్ అధికారి సికందర్ వృద్ధులకు కంటివైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ హేమలత, ఎంపీహెచ్‌ఈఓలు రామ్ కుమార్, నారాయణమ్మ, పీహెచ్‌ఎన్ లక్ష్మీదేవి, ఎంఎల్‌హెచ్‌పీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీపీ బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. శుక్రవారం తంబాపురం విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద సర్పంచు సానే జయచంద్రారెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు తేజశ్రీ, రామకృష్ణ, స్పెషలిస్టు డాక్టర్లు ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. సీహెచ్‌ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గౌరమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక

ధర్మవరం అర్బన్: రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థిని ప్రిన్సిపల్ అభినందించారు. గత నెల 29న బత్తలపల్లి ఆర్డీటీ క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డిగ్రీ కళాశాల బీకాం సెకండియర్ విద్యార్థి శ్రీనివాసులు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. కళాశాల పీడీ ఆనంద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

తాడిమర్రి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. 53 మందికిగాను 9 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ వీ.ఆంజనేయులు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రామాంజునరెడ్డి తెలిపారు.

అమడగూరు: శీతిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్ర మొదటిరోజు తెలుగు, హిందీ పరీక్షలకు 124 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 120 మంది పరీక్షలను రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ప్రభాకర్ పేర్కొన్నారు. డిపార్ట్ మెంటల్ అధికారిగా శశికళ వ్యవహరించారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలోని 6 పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 1,927 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా అందులో 28 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు.

నల్లమాడ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 139 మంది విద్యార్థులకు గాను 132 మంది పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కవిత తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ సనావుల్లా పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

కదిరి అర్బన్: పట్టణంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు తొలిరోజైన శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 4 పరీక్షా కేంద్రాల్లో 1510 మందికిగాను 1460 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఆర్‌జేడీ రవీంద్రానాయక్ తనిఖీ చేశారు.